# MODEL QUESTION PAPER – 1

## SUBJECT :- I PUC TELUGU – (05)

**TIME : 3 Hr.15 Min** **MAX MARKS : 80**

**I. (a) క్రింది వానికి సరైన సమాధానాలు రాయండి.** **10 × 1 = 10**

1. నన్నయ కాలము ………… శతాబ్దము

(ఎ) 12వ (బి) 10వ (సి) 13వ (డి) 11వ

2. పోతన గారి బిరుదము …………

(ఎ) కవిబ్రహ్మ (బి) ఆదికవి

(సి) ఆంధ్రకవితాపితామహుడు (డి) సహజపాండిత్యుడు

3. సుగ్రీవుని మంత్రి …………

(ఎ) ఆంజనేయుడు (బి) రాముడు (సి) భీముడు (డి) రవి

4. కుంతి బిడ్డను ఏ నదిలో వదిలింది …………

(ఎ) నర్మదా నదిలో (బి) గంగా నదిలో

(సి) బ్రహ్మపుత్రలో (డి) కావేరి నదిలో

5. వ్యాసమహర్షి తల్లి …………

(ఎ) మత్స్యగంధి (బి) సీత (సి) సావిత్రి (డి) రూప

6. స్వామి వివేకానందుని అసలు పేరేమి …………

(ఎ) వీరేశ్వర (బి) గుణ (సి) రాము (డి) బసవేశ్వరుడు

7. 'నిగమ శర్మ అక్క' తండ్రి పేరేమి …………

(ఎ) బిజ్జలుడు (బి) దుష్యంతుడు (సి) సభాపతి (డి) నారదుడు

8. సత్యవంతుడు మరణిస్తాడని ఎవరు చెప్పారు …………

(ఎ) వసిష్ఠ మహర్షి (బి) నారదుడు (సి) పరాశరుడు (డి) అశ్వపతి

9. త్యాగయ్య జన్మదినమేది …………

(ఎ) 04 – 5 - 1767 (బి) 05 – 7 - 1760 (సి) 07 – 1 - 1777 (డి) 05 – 4 - 1700

10. కన్యకపై ఎవరు దౌర్జన్యం చూపారు …………

(ఎ) రాజు (బి) మంత్రి (సి) ప్రజలు (డి) సేవకులు

**(b) ఈ క్రింది ఖాళీలను పూరించండి.** **5 × 1 = 5**

11. గోదావరి దేనితో ………… హస్తాలు కలిపింది

12. 'కంఠీరవ' అనగా …………

13. పంచాగ్నులు అనగా …………

14. కళ్యాణ కటకానికి రాజు …………

15. సౌరశక్తి ని గురించి శాస్త్రజ్ఞులు ఏమని హామీ ఇస్తున్నారు…………

**II. ఈ గద్యాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

కర్నూలు జిల్లాలోని అహోబలానికే 'అహోబిలం' అని కూడాపేరు. ఇది వైష్ణవులకు ప్రధానక్షేత్రం. ఇక్కడే హిరణ్యకశిపుడు పరిపాలించాడు. ప్రహ్లాదుణ్ణి హింసించాడు. విష్ణువు నరసింహరూపంతో ఉగ్రస్తంభంలో ఆవిర్భవించింది ఇక్కడే. భవనాశినీ తీరంలో నరసింహస్వామి తొమ్మిది రూపాలతో వెలసి వున్నాడు. ఈ క్షేత్రం నల్లమల అడవులలో ఉంది. ఈ అడవి చిరుతపులులకు సింహాలకు ప్రసద్ధి, అన్న మాచార్యుడు ఈ అడవులలో

నిర్భయంగా నడచి వెళ్ళాడు. ఇక్కడ దిగువ అహోబిలం, ఎగువ అహోబిలం అని రెండు ఉన్నాయి. దిగువన ప్రహ్లాదవరదుడనే పేరుతో ఎగువన ఉగ్రనరసింహ రూపంతో స్వామి ఆవిర్భవించి ఉన్నాడు. అన్నమాచార్యుడు ఈ దివ్య మూర్తులను కీర్తించాడు.

16. అహోబిలానికి మరొక పేరేమి?

17. అహోబిలంలో ఉన్న పుణ్య తీర్థమేది?

18. అహోబిలం ఏ జిల్లాలో, ఏ అడవులలో ఉంది?

19. ఈ అడవి దేనికి ప్రసిద్ధి?

20. అహోబిల నృసింహస్వామిని కీర్తించిన వారెవరు?

**III. ఈ క్రింది వానిలో రెండింటిని విడదీసి సంధి పేరు సూత్రము రాయండి.** **2 × 2 = 4**

21. మిమ్మారాధించి

22. మొఱాలించు

23. అప్పరాశరుడు

24. నిట్టూర్పు

**IV. క్రింది వానిలో మూడింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** **3 × 3 = 9**

25. పరువు నిలుపను పౌరుషము మీ కేల కలుగదొకో?

26. విన యంబున విన్నవించె విస్ఫుట ఫణితిన్

27. వినడె చూడడె తలపడె వేగరాడె

28. ''వంతు నీ పాలంబడియె''

29. వ్యక్తికి శీలం ప్రధానం

**V. క్రింది వానిలో రెండింటికి సొంత వాక్యాలు రాయండి.** **2 × 3 = 6**

30. ఈడుజోడు

31. కొంగు బంగారం

32. ఆణిముత్యం

33. నడుము బిగించు

**VI. క్రింది వానిలో మూడింటికి సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

34. ఏకలవ్యుడు ఏ రీతిగా అస్త్ర విద్యలు నేర్చాడు?

35. గంగలో వదలడానికి ముందు కుంతి ఏమని దుఃఖించింది?

36. స్వామి వివేకానందుడు సన్యాసం స్వీకరించిన విధం?

37. హంపీ క్షేత్రాన్ని గూర్చి వివరించండి?

38. వ్యవసాయ రంగంలో సౌరశక్తి ఎలా ఉపయోగపడుతుంది?

**VII. క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా రాయండి.** **1 × 3 = 3**

39. జనకుని భంగి ……………………… నంచును జాటి చెప్పుమా!

40. ప్రాంశుడు ……………………………… చరిత్రు డయ్యెడున్.

**VIII. క్రింది పద్యాలలో ఒకదానికి భావం రాయండి.** **1 × 3 = 3**

41. లావొక్కింతయు లేదు ధైర్యము విలోలం బయ్యె బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను, మూర్ఛ వచ్చె దనువున్ డస్సెన్, శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితః పరం బెఱుగ మన్నింపందగున్ దీనునిన్
రావేహిశ్వర! కావవేవరద! సంరక్షింపు భద్రాత్మకా!

42. అది రమణీయ పుష్పవన – మావన మందొకమేడ – మేడపై

నది యొక మాఱుమూలగది – ఆగది తల్పులు తీసి మేల్లగా

పదునయిదేండ్ల యీడుగల బాలిక – పోలిక రాచపిల్ల – జం

కొదవెడి కాళ్ళతోడ దిగుచున్నది క్రిందకు మెట్ల మీదగన్!

**IX. క్రింది పద్య పాద మునకు గణవిభజన చేసి యతిని గుర్తించి ఏ పద్యపాదమో తెల్పండి.**

**1 × 4 = 4**

43. దూరిన లేతవెల్గులకు దుప్పటి నెత్తితి అమ్మలేపినన్

**X. క్రింది వానిలో అలంకారాన్ని రాయండి. 1 × 4 = 4**

44. అడుగులు తడబడ బుడుతడు నడిచెను.

**XI. క్రింది వానిలో ఒకదానిని గూర్చి లేఖ రాయండి. 1 × 5 = 5**

45. సెలవు మంజూరుకోసం కళాశాల అధ్యక్షులకు లేఖ

46. తల్లి దండ్రులకు లేఖ

**XII. క్రింది వానిలో ఒకదానిని గూర్చి రాయండి. 1 × 5 = 5**

47. కెంపేగౌడ బాల్య విశేషములను తెల్పండి.

48. బెంగళూరు నగరపు గొప్పదనమును వివరింపుము

**XIII. క్రింది వానిలో ఒకదానిని గూర్చి వ్యాసం రాయండి. 1 × 5 = 5**

49. అవినీతి నిర్మూలన.

50. పరిశుభ్రత - పచ్చదనం

▫▫▫▫▫▫